1984 రక్తాక్షి ఉగాది సస్పెన్స్ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

ఒకప్పుడు తారురోడ్డే అది. కాని ఇప్పుడు దాన్ని తారురోడ్డు అనటానికి వీల్లేదు. రోడ్డంతా గతుకులు. స్ఫోటకం పోసిన మనిషి మొహంలా వుంది రోడ్డు.

ఆ రోడ్డు మీదనే ఎగురుకుంటూ వెళుతోంది బస్సు. గుంటల్లో పడినప్పుడల్లా కిర్రుమంటూ వికృతమైన శబ్దాలు చేస్తోంది.

అసలే అది డొక్కు బస్సు.. దానికితోడు గోతుల రోడ్డు. ఒక దానికొకటి బాగా సరిపోయేయి.

# తెల్లవారి-మల్లెపూలు

ప్రతాప రవిశంకర్

పుచ్చ పువ్వులా వుంది వెన్నెల.

ఆకాశంలోనించి భూమ్మీదకు వెలుతురు వర్షం కురుస్తున్నట్టుగా వుంది.

బస్సును డ్రయివ్ చేస్తూనే సిగరెట్‌ను వెలిగించాడు డ్రైవర్. అతని పేరు రసూల్. అతను పదేళ్ళ క్రితం ఆ డ్రయివర్ ఉద్యోగాన్ని సంపాదించాడు. ఎంత గతుకుల రోడ్డు మీద అయినా సరే వీలయినంత వేగంగా డ్రైవ్ చెయ్యటంలో అతను మంచి పేరు సంపాదించాడు.

ఐనా - ఆ రోడ్డు మీద బస్సు కొంచెం వేగంగానే వెళ్ళగలుగుతోంది.

ఆ బస్సులో కండక్టరుతో పాటు మరో ముగ్గురు ప్రయాణీకులు కూడా వున్నారు.

ఆ ముగ్గురిలో ఒకతను పేరు రంగారావు. అతను లాయరు. రెండో మనిషి పేరు నారాయణ. అతను కాలేజీ లెక్చరర్. మూడో మనిషి ఓ ముసలాయన.

బస్సు లోపలి లైట్లు తీసెయ్యటం వల్ల బయటి వెన్నెల ఎంతో అహ్లాదకరంగా కనపడుతోంది. బస్సు లైట్ల కాంతి రోడ్డు మీద ముందుకి వెనక్కి వూగుతోంది.

ఆ బస్సు బయల్దేరినప్పుడు సినిమాజనం ఓ అరవైమంది వరకూ ఎక్కారు. వాళ్ళంతా మొదటి రెండు వూళ్ళలోనే దిగిపోయారు. ఇక ఆ తర్వాత ఆ బస్సులో మిగిలిపోయిన ప్రయాణీకులు ఆ ముగ్గురే.

బయటి నుంచి చల్లని గాలి రివ్వున వీస్తోంది. ఆ చలిని భరించలేక ముసలాయన ఓ గుడ్డను తీసి భుజాల మీదుగా కప్పుకొని మరింత ముడుచుకుని కూచున్నాడు.

అద్దాలు లేని బస్సు-తెరలుగా కట్టిన గుడ్డలు పీలికలై తెరచాపల్లా రెపరెపా కొట్టుకుంటున్నాయి.

డ్రైవర్ సిగరెట్టును ముట్టించడం చూడగానే లెక్చరర్ నారాయణ కూడా ప్యాంటు జేబులోనించి సిగరెట్టు ప్యాక్ తీసి తనూ ఓ సిగరెట్టును వెలిగించాడు.

అతన్ని చూసి లాయరు రంగారావు కూడా షర్టు జేబులోనించి సిగరెట్ డబ్బా బయటకు తియ్యగానే కండక్టరు జేబులు వెతుక్కుని "సిగరెట్లు అయిపోయినట్టున్నాయ్. నాక్కూడా ఓ సిగరెట్టివ్వండి" అన్నాడు.

రంగారావు కండక్టరుకు సిగరెట్టుతో పాటు అగ్గిపెట్టె కూడా ఇచ్చాడు.

అందరూ సిగరెట్లు ముట్టించి పొగ వదిలారు. ముసలాయన ఒక్కసారి విలాసంగా సిగరెట్లు కాలుస్తున్న ఆ మనుషులకేసి అదోలా చూసి మళ్ళీ తన దృష్టిని బయటకు మరల్చాడు.

## కోరిక

నీ చేరువలో వుండి నీ అనురాగాన్ని
నీ కౌగిలిలో ఒదిగి ఆ ఆనందాన్ని
అనుభవించాను ఎన్నోమార్లు।
అయినా తనివి తీరడం లేదు।
అందుకే నీవు
నాదానివై వుండాలనే నా కోరిక।
ఈ జన్మకు ఆ వరం చాలిక।
ఆ మధుర క్షణాలొచ్చేవరకు జీవిస్తా।
నా ఆశ నిజం కావాలని తలుస్తూ॥

—బి. శారదాదేవి

రోడ్డుకు రెండువైపులా వున్న చింతచెట్లు జడలు విరబోసుకున్న రాక్షసుల్లా వున్నాయి.

చెట్ల వెనగ్గావున్న పొలాల్లో మొక్కలు రివ్వున వీస్తున్న గాలికి పిచ్చిగా వూగుతున్నాయి..

లాస్టు బస్సు —నైట్ హాల్టు బస్సు— ఎప్పుడూ అంతే గమ్యం చేరేసరికి ఒక్కోసారయితే డ్రయివరూ, కండక్టరే మిగిలిపోతారు— ఒక్క ప్రయాణీకుడు కూడా ఉండడు.

"చలిగా వుంది" అన్నాడు లాయరు రంగారావు పొగ బయటకు వదులుతూ. బయటికొచ్చిన పొగ గాల్లో కలిసిపోయింది.

"అవును; ఈ ఏడాది చలి ఎక్కువగానే వుంది. నేనసలు ఈ బస్సుకు బయల్దేరేవాడిని కాదు. ఉదయమే నాకు స్పెషల్ క్లాసు వుంది" అన్నాడు నారాయణ.

"మా మిసెస్‌కు ఒంట్లో బావుండ్లేదు. అందుకే నాకూ ఈ ప్రయాణం తప్పనిసరి అయింది. ఈ రోడ్డులో ఇంత రాత్రప్పుడు ఈ ప్రయాణం హారిబుల్...." రంగారావన్నాడు.

"మీరిలా అనుకుంటున్నారు సార్.... మరి మా సంగతి ఏమిటి? ఎవరు వున్నా లేకపోయినా మాకు తప్పదు కదా ఈ డ్యూటీ? పైగా ఈ మధ్య రోజులు బాగో లేవు....బస్సు దోపిడీల గురించి మీరు వింటూనే వున్నారుకదా" అన్నాడు కండక్టర్ అదోలా.

"నిజమే .. ఇలాంటి రూట్లలో రాత్రి పదిగంటలు దాటిందంటే ఇతర వాహనాలు ఏవీ తిరగవు. నలుగురు మనుషులు బస్సు నాపి ఏం చేసినా దిక్కుండదు" రంగారావే అన్నాడు సిగరెట్టు ముక్కను బయటకు విసిరి.



"నైట్ డ్యూటీ పడిందంటే మా గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నట్టే.... చచ్చిపోయినా పర్వాలేదు సార్.... మా ప్రాణాలు పోయిన తర్వాత ఎవరైనా చెయ్యగలిగింది ఏముంది? ఇప్పటికి మూడు రోజులనుంచీ మాకు నైట్ డ్యూటీ పడుతోంది. బందిపోటు దొంగలతోపాటు మాకు ఈ రూట్‌లో దయ్యాలభయం కూడావుంది" అన్నాడు కండక్టర్ కొంచెం చిన్నగా—

"దయ్యాల భయమా?" ఇద్దరూ ఒకే సారి అన్నారు రంగారావు, నారాయణ.

"అవున్సార్.... రెండ్రోజుల క్రితం మాకు ఈ రూటులో ఓ దయ్యం కనిపించింది" అన్నాడు డ్రయివర్ ఒకసారి తల తిప్పి ఆ ముగ్గురినీ చూస్తూ.

దయ్యమనేసరికి ముసలాయన కూడా కండక్టర్ కేసి చూశాడు.


"ఆశ్చర్యంగా వుంది. ఎక్కడ కనిపించింది? స్పష్టంగా చూశారా?" అనడిగాడు రంగారావు. అతడికి దయ్యాలున్నాయని విపరీతమైన నమ్మకం వుంది. దయ్యాల కథలంటే మంచి ఇంట్రెస్టు కూడావుంది.

"ఇక్కడ కాదు. ఇంకొంచెం దూరం పోయిన తర్వాత తుమ్మలచెరువు వస్తుంది.. అక్కడ కనిపించింది. తల్చుకుంటే మాకు ఇప్పటికీ భయంగా వుంది."

"నేనమ్మను.. దయ్యాలు లేవు.. పిశాచాలు లేవు.. అంతా మీ భ్రమ" అనేశాడు నారాయణ.

అతగాడికి నిజంగానే దయ్యాలంటే నమ్మకంలేదు. మనిషి చచ్చిపోయిన తర్వాత బూడిదగా మారిపోతాడు. ఇంకెక్కడి ఆత్మ? ఇంకెక్కడి దయ్యాలు? అంటాడు నారాయణ.

"భలేవారు సార్. ఇంతకుముందు నేను కూడా మీలాగే మాట్లాడేవాడిని. ఎవరైనా




దయ్యాలంటే ఎక్కడున్నాయో చూపించమని అడిగేవాడిని. కాని మొన్న రాత్రి ఆ సంఘటనతర్వాత దయ్యమంటే ఏమిటో తెలిసింది" బెదురుతున్న కళ్ళతో చెప్పాడు కండక్టరు.

ముసలాయన రివ్వున వీస్తున్నగాలి కళ్ళలోకి పోతుంటే కళ్ళను చిట్లించి కండక్టరు మొహంలోకి గుచ్చినట్టు చూశాడు.

అయితే ముసలాయన చూపును వాళ్ళెవ్వరూ పట్టించుకోలేదు.

"మీరు ఎన్నయినా చెప్పండి.... దయ్యాలనేవి లేవు. మనం చెప్పుకునేవన్నీ కేవలం కథగే" అన్నాడు నారాయణ గట్టిగా—

"అలా అనకండి.... దయ్యాలు తప్పకుండా వున్నాయి. ఒకటి రెండు సార్లు నాకూ కూడా అనుభవం అయింది. నేను లాయర్ని. ఎవరో సాధారణమైన వ్యక్తి భ్రమ పడ్డాడని అనుకుంటే అర్థం వుంది. కాని నేను కూడా భ్రమపడి వుంటానంటే నేను ఒప్పుకోను ... అవునా.... ఇంతకీ మొన్న రాత్రి జరిగిన సంఘటన ఏమిటంటారు?" అన్నాడు రంగారావు— ఆ సంఘటన ఏదో తెలుసుకోవాలన్న ఉత్సాహంతో.

నారాయణ ఎందువల్లనో మాట్లాడలేదు. కండక్టరు ఆ సంఘటన గురించి చెప్పిన తర్వాతనే తాను మాట్లాడదామని అనుకున్నాడేమో.

ముసలాయన ఆ ముగ్గురినీ చూస్తున్నాడు.

బస్సు ఒక్కసారి గోతిలోకి దిగి ఎగిరి పడింది.. లోపలి మనుషులు ఒక ఎగురు ఎగిరారు.. రంగారావుకి ఎదురు సీటు రాడ్ కొట్టుకున్నది.

రోడ్డును—ఆ రోడ్డు గురించి పట్టించుకోని మనుషులను బూతులు తిడుతున్నాడు డ్రైవరు.

"మొన్న కూడా ఇట్లాగే వెళుతోంది బస్సు.. అప్పుడూ పన్నెండు గంటలు కావస్తోంది. ఆ రోజున బస్సులో ఎవ్వరూ లేరు. ఇద్దరమే వున్నాం. నాకు నిద్ర వస్తోంది. కాని ఈ రోడ్డు ఇలా వుండటం వల్ల నిద్రపోదామని నేను చేసిన ప్రయత్నం వృధా అయింది. అంతేకాదు. ఈ దొంగల బెడద కూడా వుంది కదా! అందుకని కళ్ళు తెరుచుకుని రోడ్డు మీదకు చూస్తూ కూర్చున్నాను. బస్సు తుమ్మల చెరువుకు దగ్గరవుతున్నప్పుడు రోడ్డు పక్కగా చిన్న సంచీ పట్టుకుని నిలుచున్న ఓ ఆడమనిషి కనిపించింది. దూరంనించే ఆమెను చూసిన డ్రైవర్ 'ఆపమంటావా?' అనడిగాడు. నిజానికి అక్కడ దగ్గర్లో వూరు లేదు. నాకూ ఆశ్చర్యం కలిగింది. అంత రాత్రప్పుడు ఆ స్త్రీ అక్కడ ఒంటరిగా ఎందుకు నిలబడివుంది అనుకున్నాను. ఒక్కోసారి మనకు తెలియవి. మనం వూహించలేని కారణాలు ఎన్నో వుంటాయి. పాపం ఆడమనిషి. వయసు మళ్ళినట్టుగానే తోచింది. అందుకనే బస్సుని ఆపమన్నాను.

డ్రయివర్ ఆమె పక్కగా బస్సును ఆపాడు. నేను దోర్ తెరిచి టిక్కెట్లు అందుకున్నాను. డ్రయివర్ అప్పుడే సిగరెట్టు వెలిగించుకుంటున్నాడు. తెరిచిన దోరు తెరిచినట్టుగానే వుంది. ఆ స్త్రీ లోపలకు ఎక్కలేదు. అక్కడ మాకు కనపడలేదు. 'ఎక్కడా ఆమె' అని డ్రయివర్‌ని అడిగాను. 'ఏమో' అన్నాడు. చుట్టూ వెతికాము. ఎక్కడా కనపడలేదు. ఐతే ఒక్క క్షణంలో ఆమె దూరంగా ఓ పొలం గట్టు మీద అలాగే సంచీ పట్టుకుని నిలబడి కనిపించింది. మేమిద్దరం వణికిపోయాము. పదినిముషాలు పరిగెత్తినా ఒక మనిషి ఆ పొలాల గట్లమీద పడి అంత దూరం వెళ్ళడం అసాధ్యం. అలాంటిది రెండుక్షణాల్లో ఆ వయసు మళ్ళిన మనిషి అక్కడకు ఎలా వెళ్ళగలిగింది? చూస్తూనే వున్నాం. ఆమె ఉన్నట్టుండి మాయమైపోయింది. ఇప్పుడు చెప్పండి; అది దయ్యమంటారా? కాదంటారా?" నిలదీసి అడిగాడు కండక్టర్.

"నో డౌట్. అది దయ్యమే" అన్నాడు రంగారావు. "కాదు అంతా భ్రమ" అన్నాడు నారాయణ. ముసలాయనేమీ మాట్లాడలేదు.

ఇంతలోనే—

"బాబోయ్ దయ్యం.." అని కీచుగా అరిచాడు డ్రయివర్.. అరుపుతో పాటు బస్సు కూడా పక్కకు లాగింది.

అంతా వులిక్కిపడ్డారు.

ముందుగా రంగారావు తేరుకుని "ఎక్కడా?" అన్నాడు.

దయ్యమున్నందుకు నారాయణ వులిక్కిపడలేదు కాని సడన్‌గా డ్రయివర్ అలా అరిచినందుకు వులిక్కిపడ్డాడు.

"అదిగో .. కొంచెం దూరంలో అక్కడ రోడ్డు ప్రక్కగా నిలబడివుంది" అన్నాడు డ్రైవర్ బస్సును బాగా స్లోచేసి.

అంతా ముందుకు చూశారు....

కొంచెందూరంలో రోడ్డు ప్రక్కనే ఓ యువతి నిలబడివుంది. భుజానికి హాండు బ్యాగ్ తగిలించుకుని వుంది. తెల్లటి చీర కట్టుకుంది. తల్లో మల్లెపూలుకూడా కనబడుతున్నాయి. నిల్చుని బస్సు కోసమే చూస్తోంది.

"దయ్యమా?" అన్నాడు రంగారావు.

## ఇలా చూడు

ఆహారం రూపంలో
ఆయువు నిన్ను కలుస్తూనే వుంది
కళ్ళల్లోంచి, చెవుల్లోంచి
ప్రపంచ జ్ఞానం నీ గుండెల్లోకి
ప్రవహిస్తూనే వుంది
కనీసం ఒక్క ప్రాణి అయినా
నీ ఉనికిని ఆశిస్తూనే వుంది
నిద్ర రూపంలో మృత్యువు
నిన్ను పలకరిస్తూనే వుంది
అరణ్యమో, ఎడారో
నీ ఆవాసం కాదుగదా!?!
ఎందుకంత నిరాశ?
ఎందుకింత దురాశ?

— ఆచార్య తిరుమల

"ఏమో ... నిజానికి అక్కడికి ఓ రెండు మైళ్ళదూరంలో ఓ వూరు వుంది. అవ్వు డప్పుడు రాత్రిపూట కూడా అక్కడ ఒకరిద్దరు బస్సెక్కుతుంటారు" అన్నాడు కండక్టరు.

"ఆ తెల్లచీర-మల్లెపూలు చూస్తుంటే నాకు అనుమానంగానే ఉంది" రంగారావన్నాడు.

నారాయణ అప్పుడు పెద్దగా నవ్వాడు.

అంతా అతన్ని విచిత్రంగా చూశారు దయ్యం పట్టిందేమోనని.

"బస్సును పోనివ్వండి డ్రయివరుగారూ. అవతల తెల్లచీర కట్టుకుని మల్లెపూలు పెట్టుకుని ఓ యువతి బస్సుకోసం ఎదురు చూస్తుంటే భయపడతారేంటి. ఒకవేళ మీరన్నట్లుగా దయ్యమే ఐనా ఇబ్బంది ఏముంది? ఈ వాతావరణంలో అదైతే చాలు-హుషారుగా వుంటుంది. దయ్యమైనా ఫర్వాలేదు...." అన్నాడు నవ్వటం ఆపి.

ముసయన అతడికేసి అదోలా చూశాడు.

బస్సు పూర్తిగా ఆగిపోయింది.

డ్రయివర్- కండక్టర్ కేసి చూశాడు. కండక్టర్- రంగారావుకేసి చూశాడు.

వాళ్ళ చూపుల్ని అర్థం చేసుకుని "మీకేం భయంలేదు.... నేనున్నాను.... ఆ మనిషి నిజంగా దయ్యమే ఐతే దాని అంతు నేను తేల్చుకుంటాను" అన్నాడు హుషారుగా నారాయణ.

అప్పుడు బస్సు కదిలింది.

ఆ యువతికి దగ్గరయ్యింది. ఆగిపోయింది.

వెంటనే డోర్ తెరిగాడు కండక్టర్. ఆ యువతి లోపలకు ఎక్కి ఖాళీగా వున్న రెండో సీట్లో కూర్చుని హ్యాండ్ బ్యాగ్‌లో నుంచి డబ్బులు తీసి ఇచ్చి టిక్కెట్టు తీసుకుంది.

రెండు నిముషాల్లోనే ఆ యువతి నిజంగానే మనిషనీ, దయ్యం కాదనీ వాళ్ళంతా గ్రహించారు.

"చూశారా.... అందమైన ఆడదాన్ని చూపి మీరంతా దయ్యమని భయపడ్డారు" అన్నాడు నారాయణ చిన్నగా.

"అవును. ఇప్పటివరకూ మనం ఆ కబుర్లే చెప్పుకుంటున్నాం కదూ" అని నవ్వేశాడు రంగారావు. కండక్టరు కూడా తేలిగ్గా నవ్వాడు ఆ యువతి తల్లోవున్న మల్లెపూల సువాసనలను పీల్చుకుంటూ.

నారాయణకు ఆ యువతి అందం చూడగానే మనసులో ఏవో వికృతమైన వూహలు కదిలాయి. రంగారావుకూడా హృదయంలో ఆ యువతిగురించి ఆలోచనలు చేస్తున్నాడు. కండక్టరు ఆమె ఎటువంటి మనిషి అయి వుంటుందో అంచనా కడుతున్నాడు.

డ్రయివరు కూడా ఆ యువతి తన సొంతమయితే ఎంత బావుంటుంది అనే ఆలోచనలోనే వున్నాడు డ్రయివ్ చేస్తూ.

ఉన్నట్టుండి ఆగిపోయింది బస్సు అందరి ఆలోచనలను చెదరగొడుతూ.

"ఏమయ్యింది?" నారాయణ అడిగాడు. అతడికి మనసులో బస్సు చెడిపోతే బావుండుననే కోరిక వుంది.

డ్రయివర్ మాట్లాడలేదు ఓ ఐదు నిముషాలు. ఆ తర్వాత పదినిముషాలు ప్రయత్నంచేసి "లాభంలేదు .... చెడిపోయింది" అంటూ డోర్ తెరుచుకుని కిందికి దిగాడు.

అతను దిగగానే కండక్టరు. రంగారావు. నారాయణ కూడా దిగారు.

"చచ్చిపోయాం.... ఇప్పుడు మనకేమిటి దారి? ప్రయత్నం చెయ్యండి డ్రయివర్ గారూ" అన్నాడు రంగారావు.

"ఇక నావల్ల కాదు.... ఇది నావల్లయ్యే రిపేర్ కాదు...." అని నిర్మొహమాటంగా చెప్పారు డ్రయివర్.

"ఇప్పుడేం చేస్తాం? ఈ రాత్రికి ఈ బస్సులో జాగరణ చెయ్యటమేనా? .."

"అంతే ... ఈ మధ్యలో ఏదయినా వెహికల్ వస్తే అందులో వెళ్ళడం.... లేకపోతే రేపు వచ్చే ఫస్టు బస్సులోనే వెళ్ళాలి" అన్నాడు కండక్టరు.

"మీరేం దిగులుపడకండి. ఈ రాత్రి మనకు బ్రహ్మాండంగా గడిచిపోతుంది. ఎందుకు అనవసరంగా వర్రీ అవుతారు?"


## నూతన యవ్వనం పొందండి

### సంతానవంతులు కండి!



### చర్మవ్యాధులనుండి విముక్తులు కండి!

దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత. దాంపత్య సుఖము లేకపోవుట. ఉబ్బసము. మేహ మచ్చలు. మొదలగు సమస్త దీర్ఘవ్యాధులకు అద్భుత ఆయుర్వేద చికిత్స!

పోస్టు ద్వారా చికిత్స కలదు.

క్యాంపులు: *ప్రతి ఆదివారం భీమవరం—షణ్ముఖ లాడ్జిలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6-30 గంటల వరకు. *ప్రతినెల 1 మరియు 16 తేదీలలో రాజమండ్రి—హోటల్ అప్సరలో మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు.

## డా॥ డి. మార్కండేయులు

ఆయుర్వేదభిషక్, సెక్స్ స్కిన్ స్పెషలిస్ట్

పార్కు రోడ్, గుడివాడ—521 301

ఫోన్స్: ఆఫీసు: 522 నివాసం: 540



## జాగృతి చిట్టి(మినీ)కథల పోటీ

ఈ సంవత్సరం కూడా దీపావళికి జాగృతి చిట్టి కథలపోటీని నిర్వహిస్తున్నది.

ఇతివృత్తం: నీతి, నిజాయితీలతో వ్యవహరించేవారికి నేటి సమాజములో స్థానమే లేదనేది వాస్తవం కాదు. రచయిత నిష్కల్మశ హృదయంతో పరిశీలిస్తే... అనేక అడ్డంకులను అధిగమిస్తూ, నీతిగా జీవించగలుగుతున్న ధైర్యవంతులెందరో కనిపిస్తారు. అటువంటి సాహసవంతుల జీవితాల్లోని స్ఫూర్తినిచ్చే సంఘటనలు ఇతివృత్తంగా కథలను ఆహ్వానిస్తున్నాం.

- కథ 450 పదాలకు మించరాదు.
- చిరునామాపైన "చిట్టి కథల పోటీకి" అని వ్రాయాలి.
- 31.8.84వ తేదీలోపు మాకు అందాలి.
- ఉత్తమమయినవిగా ఎంపికయిన అయిదు కథలకు ఒక్కొక్క దానికి 200 రూ.ల బహుమతి నిస్తాము.
- ఎంపికైన కథలను దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురిస్తాము, మిగిలిన కథలలో కొన్నింటిని సాధారణ సంచికల్లో ప్రచురణకు స్వీకరించే హక్కు మాకుంటుంది.

1000

సంపాదకుడు-జాగృతి-పోస్టు బాక్సు 1041
నారాయణగూడ-హైదరాబాద్-500 029

# సుభాషితాలు

మహనీయులు చరిత్రను సృష్టించరు. చరిత్రే మహాపురుషులను మలుస్తుంది.
—స్టాలిన్

* * *

యువకునిలో తొలి ప్రేమకు చిహ్నం పిరికితనం. ఆడపిల్ల తొలకరి ప్రేమకు గుర్తు ధైర్యం. ఇరువురూ పరస్పరం చేరువైన తర్వాత వీరి గుణాలు వారు. వారి గుణాలు వీరు పొందుతారు. ఆడపిల్ల సిగ్గుపడటం. మగవాడు ధైర్యం చేయటం జరుగుతుంది.
—విక్టర్ హ్యూగో

* * *

నిజంగా తాను ప్రేమించే స్త్రీని ఎప్పుడూ పొగడడు.
—టుకెర్‌మన్

* * *

ఈ లోకానికి వింతవారంగా వస్తాము. అతిథుల్లా వుంటాము. స్నేహితులుగా వెళ్ళిపోతాము.
—టాగూర్

సేకరణ: కనగాల రవి

నువ్వు ఒక వేలుపెట్టి ఎదుటి మనిషిని చూపితే, నాల్గు వేళ్ళు నిన్ను చూపుతాయని మరవకు.
—లూయీ బైజర్

* * *

సంతోషాన్ని, ఆనందాన్ని దాచుకొనే వ్యక్తి, దుఃఖాన్ని బాధనీ దాచుకొనే వ్యక్తి కన్న గొప్పవాడు.
—లానెటర్

* * *

నిజమైన యోగ్యత నది లాంటిది. లోతు హెచ్చేకొలది, తక్కువ శబ్దంతో గంభీరంగా ప్రవహిస్తుంది.
—హా. షాఫ్ట్స్

* * *

దుర్జనులు తమ లోపాలను సమర్థించుకొంటారు. సజ్జనులు వాటిని విసర్జిస్తారు.
—బోవీ

* * *

అన్నీ పోగొట్టుకున్నా యింకా భవిష్యత్తు మిగిలే వుంటుంది.
—ఎస్. బోలీ

సేకరణ :

—కంభంపాటి సాంబశివమూర్తి, రేలంగి

అన్నాడు నారాయణ చిన్నగా.

"ఏమిటి మీరనేది?" అన్నాడు రంగారావు.

అప్పుడు నారాయణ వాళ్ళకు బస్సులోనే కూర్చుని వున్న ఆ యువతిని చూపిస్తూ చిన్నగా గుసగుసగా ఏదో చెప్పాడు.

వాళ్ళు విని "నిజంగానా!" అన్నారు ఆశ్చర్యంగా. ఆ వెన్నెట్లో వాళ్ళ కళ్ళు సంతోషంతో. ఆశతో- ఉత్సాహంగా మెరిశాయి.

"అవును. ఆ తెల్లచీర- మల్లెపూలు చూస్తుంటే మీకు అర్థంకావడం లేదా? పూర్తిగా అదే కేసు. లేకపోతే ఈ అర్థరాత్రి వేళ ఎందుకు బయలేసుతుంది? ఇలాంటి బజారు ఆడవాళ్ళని నేను సులభంగా గుర్తుపట్టగలను. వాతావరణం ఎలా వున్నదో చూడండి. ఎందుకు మనం సమయాన్ని వృధాచెయ్యటం?" అన్నాడు చిన్నగా-

"అవును..నిజమే..అదేకేసు.. లేకపోతే పెళ్ళికాని ఓ అందమైన ఆడది ఇట్లా తెల్లచీరతో మల్లెపూలతో ఎందుకు బయల్దేరుతుంది?. ఆయన చెప్పిందే నిజం"అన్నాడు డ్రయివర్.

"మీరు ఊ అనండి. నేను అసలు విషయంలోకి దించుతాను" అన్నాడు నారాయణ ఉత్సాహంగా.

అంతా తలలు వూపారు హుషారుగా.

వాళ్లలా మాట్లాడు కుంటున్నప్పుడు ఆ యువతి చిన్నగా కిందికి దిగింది.

అప్పుడు నారాయణ ఆ యువతి దగ్గరగా వెళ్ళి, "వాతావరణం హుషారుగా వుంది కదూ" అన్నాడు వెకిలిగా నవ్వి.

ఆమె మాట్లాడలేదు. అదోలా అతడికేసి చూసింది.

"సరే కబుర్లెందుకు?అలా పక్కనేవున్న జొన్నచేలోకి వెళదామా?" అన్నాడు.

అప్పుడాయువతి "మీరు చదువు. సంస్కారం వున్న మనుషులేనా?" అన్నది తీక్షణంగా చూస్తూ.

నారాయణ మళ్ళీ వెకిలిగా నవ్వి, "నలుగురం వున్నామని భయపడుతోంది. ఇక మాటలతో లాభంలేదు. ఆ జొన్నచేలోకి ఈడ్చుకెళదాం" అన్నాడు ఆ యువతి భుజం మీద చెయ్యివేసి.

డ్రయివర్ ముందుకువచ్చాడు. తర్వాత మిగిలిన ఇద్దరూ ఎంతో ధైర్యంగా ముందుకువచ్చారు అక్కడ మానవ మాత్రుడెవడూ లేడు కాబట్టి.

ఆ యువతి నోరుమూసి పక్కనేఉన్న జొన్నచేలోకి లాక్కెళ్ళారు. అప్పుడే బస్సులో నించి కర్రపోటు వేసుకుంటూ ముసలాయన కిందికి దిగాడు..


రెండు నిమిషాల్లోనే లాగిపెట్టి తన్నినట్టు కీచుగా అరుస్తూ షాక్ కొట్టిన వారిలా ఆ నలుగురూ రోడ్డుమీదకు పరుగున వచ్చిపడ్డారు ముసలాయన దగ్గర.

ఒక నిమిషం తర్వాత ఆ యువతి చెదిరిన చీర కుచ్చెళ్ళు సరిచేసుకుంటూ అక్కడికి వచ్చి "స్టేజీ యాక్టర్ కమలాకరం పేరు మీరు వినే వుంటారు. ఆ కమలాకరాన్ని నేనే.... ఆడ వేషం వెయ్యటంలో ఈ ప్రాంతంలో నన్ను మించినవాళ్ళులేరు. రాత్రిపూట ఇలా అప్పుడప్పుడు నేను ప్రయాణాలు చేస్తూ వుంటాను. ఇక్కడికి దగ్గర్లోనే వున్న ఓ పల్లెటూళ్ళో చిన్న నాటికవుంటే వేసి ఈ ఆడవేషంలోనే బయల్దేరాను. మళ్ళీ రేపు సాయంత్రం నేను ఈ వూరికి రావాలి. ఇంతకు ముందుకూడా ఓ సారి ఓ ముసలాయన నన్ను రేప్ చెయ్యబోయాడు నిజంగానే ఆడదాన్నని. ఆయినా మీలాగే ఖంగుతిన్నాడు. ఏం మగాళ్ళండీ మీరు? నిజంగా ఆడదాన్నే ఐతే ఈ అర్థరాత్రిపూట ఒంటరిగా ప్రయాణం చెయ్యగలనా?" అన్నాడు యువతి వేషంలో వున్న కమలాకరం.

ఇంతలోనే "దయ్యాలు, దయ్యాలు"అని అరిచాడు ముసలాడు.

"ఎక్కడా?"అన్నారు వాళ్ళు ఖంగారుగా

"ఎక్కడో కాదు. ఇక్కడే! మీనలుగురే అసలైన దయ్యాలు. చదువు-సంస్కారం వున్న మీరే మీతో ప్రయాణంచేసే ఆడదాని మానాన్ని బలితీసుకోటానికి రాక్షసుల్లా ప్రవర్తించారు. దయ్యాలు మీకంటే ప్రమాదకరమైనవా?నిజంగా దయ్యాలే ఉండి వుంటే మీకంటే అవే నయం. ఈ ఆడవేషంలో వున్న మనిషి మగాడు కాబట్టి సరిపోయింది ఒకవేళ అన్నెం పున్నెం ఎరుగని అవసరం కొద్దీ ప్రయాణంచేస్తున్న ఆడకూతురయితే?" -వెన్నెట్లో వాళ్ళ తలలు వంగిపోయాయి.



*